


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 11 జూన్ 2025

పేజీలు 8


**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యామ్ ఫ్లంజ్ పూల్‌పై అండర్‌వాటర్‌వీడియోగ్రఫీ సర్వేను ప్రారంభించారు.విశాఖ సీలైన్ ఆఫ్షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన 14 మంది నిపుణుల బృందం సభ్యులు అత్యాధునిక కెమెరాలతో నీటిలో దిగి ఫ్లంజ్ పూల్‌లోతు,విస్తీర్ణంపై వీడియో తీయనున్నారు.12 రోజులపాటు ఈ సర్వే కొనసాగనుంది. 2009 వరదల సమయంలో శ్రీశైలం డ్యాం గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తే క్రమంలలో నీటి ఉధృత్తికి ముందు భాగాన్నఏర్పడిన గొయ్యి ప్రాంతాన్నే ఫ్లంజ్ పూల్ అంటారు. దానివల్ల భవిష్యత్తులో డ్యాంకు ముప్పు తప్పదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ బృందంసూచించింది.ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ఫ్లంజ్ పూల్ పై వివిధ కమిటీల అధ్యయనం చేయించారు.భద్రతా దృష్ట్యా పూణేకి చెందిన శాస్త్రవేత్తల బృందం అధ్యయనం ముగిసిన వెంటనే విశాఖకు చెందిన సీలైన్ ఆఫ్ షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన 14 మంది నిపుణులతో నీటిలో ఏర్పడిన గుంతలను ఆధునిక కెమెరాలతోచిత్రీకరిస్తున్నారు.ఫ్లంజ్‌పూల్ లోతు, విస్తీర్ణం దెబ్బతిన్న సిలిండర్ల పరిస్థితి, యాప్రాన్ తదితర వాటిపై అండర్ వీడియోగ్రఫీ చేపడుతున్నారు. ప్రతి ఏటా సర్వేలు చేస్తున్నారు. మిగతా 2లో



## శ్రీశైలం డ్యామ్ ఫ్లంజ్ పూల్ పై

# అండర్ వాటర్ వీడియోగ్రఫీ



అండర్ వాటర్ వీడియో గ్రఫీ నిర్వహిస్తున్న దృశ్యం

- అన్నదాతలకు ఆనందమైన పండగ
- పెంచి పోషించిన పశుసంపదకు రంగుల హంగులు
- సాగు బడికి ఛలోఛలో మంటూ..
- తొలకరి వానలతో మురిసిన అన్నదాత

**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** తొలకరి చినుకులు పడగానే అన్నదాతల ముందు వచ్చే పండగ ఏరువాక.. వానలు పడ్డాక వ్యవసాయం సాగాలని.. పంటలు ఆనందాన్ని ఇవ్వాలని ఆకాంక్షిస్తూ అలం పట్టి రైతన్న.. అరకతో పొలం దున్ని.. విత్తు పుడమి తల్లి ఒడిలో వేసి సాగు బడికి చలో చలో మంటూ మురిసిపోయే ఆనందామైన పండగ ఏరువాక.. అన్నదాతలు పెంచి పోషించిన పశు సంపదకు రంగులతో హంగులు నింపి. గ్రామచావడి లోఊరేగింపు చేసి.. తోరణాలు తెంపుతూ ఎంతోఉత్సాహంగా జరుపుకునే సంబరాల పండుగ ఏరువాక..ఏరువాక వచ్చిందంటే చదువుకునే పిల్లలకు చదువుల బడి ఎలా పిలుస్తుందో..పొలంబడికి రైతన్నను బుడమే తల్లి రా రా అంటుంది.. తొలకరి విత్తు సాగు చేస్తే వచ్చిన పంటలతో ఆనందంగా ఉండమంటుంది.. మిగతా 2లో

# ఏరువాకా సాగాలోన్నో..రైతన్న



### నగరంలో హల్‌చల్ చేసిన

# చైన్‌స్నాచర్లు



- మూడుచోట్ల స్నాచింగ్‌కు పాల్పడిన చైన్‌స్నాచర్లు
- 10 తులాల బంగారు గొలుసులు అపహరణ
- నిద్రమత్తులో పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో హల్‌చల్ చేసి మూడో చోట్ల చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన చైన్ స్నాచర్లు. 10తులాల బంగారు గొలుసులు లాక్కెళ్లిన ఇరానీ గ్యాంగా..?అని పోలీసులు అనుమాన పడుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం సాయంత్రం 5.30ప్రాంతంలో త్రీటౌన్ పరిధిలోని వెంకటాద్రినగర్‌లో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి యశోద అనే మహిళ మెడలోంచి మిగతా 2లో

### అమరావతి మహిళలను కించపరిచిన వారి పై

# కఠినచర్యలు తీసుకోవాలి

- వేశ్యల రాజధాని అనడం ఆడజాతికే అవమానం
- కర్నూలులో టీడీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో రోడ్డెక్కి నిరసన తెలిపిన మహిళలు

**కర్నూలు,మేజర్‌న్యూస్ః**అమరావతి వేశ్యల రాజదాని అంటూ వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజు, డిబేట్ నిర్వహించిన సాక్షి టివి చానల్ వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కర్నూలులో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో మిగతా 2లో

ర్యాలీగా వస్తున్న మహిళలు




# చీకట్లో పసికందులు,బాలింతలు

### ఆరోగ్య కేంద్రంలో కరెంటుపోతే కష్టాలే



టార్చ్‌లైట్‌తో గర్భవతి అన్నం తింటున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

### బాలింతలకు, పసికందులకు తప్పని కరెంటు కష్టాలు

**కోసిగి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కరెంటుపోతే పసికందులకు, బాలింతలకు తప్పని కష్టాలు కనిపిస్తున్నాయి. కరెంటు పోతే చీకట్లోనే పసికందులు, బాలింతలు ఉండడం జరుగుతుంది. ఇప్పట్లో ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్ ఉండడం వల్ల ఆ సెల్‌ఫోన్ టార్చ్‌ను వేసుకొని పసికందులను, బాలింతలను బంధువులు చూసుకోవడం జరుగు తుంది. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో దోమలుకుట్టే ప్రమాదం ఉన్నా.. అధికారులు మాత్రం మిగతా 2లో

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

# షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుకు దూరం

- గ్రామీణ ప్రాంత విద్యార్థులకు దక్కని అవార్డులు
- షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డు ప్రైవేట్‌కేనా..
- గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న షైనింగ్ స్టార్‌ప్రతిభ అవార్డులు గ్రామీణ ప్రాంత,విద్యార్థులకు దక్కకపోవడం గమనార్హం.పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలకే అవార్డులు దక్కడంతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డులు ప్రైవేటు విద్యను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో

సూర్య

బుధవారం | 11 జూన్ 2025

# ఏరువాకా సాగాలోన్రో.. రైతన్న

(మొదటి పేజి తరువాయి)

ఏరువాక వ్యవసాయాన్ని ఆరంభం చేసుకొని ముందుకు సాగుతున్న రైతాంగానికి.. అంతా మంచి జరిగి.. కష్టాలకు తగ్గ ఫలితాలు ఎందుకోవాలి అని ఆకాంక్షిద్దాం..

# చీకట్లో పసికందులు, బాలింతలు

(మొదటి పేజి తరువాయి)


టార్చ్‌లైట్‌తో బాలింతలు,చిన్నారులు వారి తల్లిదండ్రులు(ఫైల్‌ఫోటో)

పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని బాలింతల తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. కరెంటు పోతే మాత్రం సెల్‌ఫోన్ టార్చ్ వేసుకొని పసికందులకు తల్లిపాలు ఇవ్వడం, బాలింతలకు తల్లులు భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. కరెంటుపోతే ఇన్వెర్టర్ సౌకర్యం ఉన్నా.. ఆ ఇన్వెర్టర్ చెడిపోయి నెలలు కావస్తున్నా..ఇప్పటికీ మరమ్మత్తులు చేపట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బాలింతల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు కరెంటుపోతే హాస్పిటల్‌లోకి వెళ్ళాలంటే భయం భయంగా ఉందని సెల్‌ఫోన్‌ల టార్చ్‌లతో హాస్పిటల్‌లోకి వెళుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చీకటి, దోమలను నుండి చిన్నారులను కాపాడాలని కోరుతున్నారు.

# ఘనంగా సయ్యద్ బాబా ఫరీద్ గంధం

**భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు**


గంధంను తీసుకొస్తున్న పీఠాధిపతి సయ్యద్ నూర్ బాబా సాహెబ్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండల పరిధిలోని సిరాలదొడ్డి సబ్ స్టేషన్ వద్ద వెలిసిన శ్రీ సయ్యద్ బాబా ఫరీద్ ఉరుసు మహోత్సవంలో భాగంగా మంగళవారం గందోత్సవంఘనంగా నిర్వహించారు. గుడికల్లు గ్రామం నుండి గందోత్సవాన్ని దర్గా పీఠాధిపతి సయ్యద్ నూర్ బాబా సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో ర్యాలీగా ప్రారంభించారు. శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, గాంధీ సర్కిల్, కర్నూల్ బైపాస్ రోడ్డు మీదుగా దర్గాకు చేరుకున్నారు. ఈ గంధోత్సవంలో భక్తులు ఇతర రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో పాల్గొన్నారు. దర్గాకు వచ్చిన భక్తులకు దర్గా ఆవరణంలోఅన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు.బుధవారం తెల్లవారుజామున సయ్యద్ బాబా ఫరీద్ స్వామికి గంధం ఎక్కించారు. రాత్రి ఖావాలీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదర్గా నిర్వాహకులు సయ్యద్‌ఖాదర్ బాబాసాహెబ్,సర్ఫరాజ్ బాబా సాహెబ్, కౌతాళం దర్గా పీఠాధిపతి సయ్యద్ మున్నా సాహెబ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సదరం క్యాంపులు నిర్వహించండి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో సదరం క్యాంపులను పునః ప్రారంభించాలని కాంగ్రెస్ ఇంచార్జీ, న్యాయవాది క్రాంతి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ డివిజన్ కేంద్రమైన గత ఆరు నెలలుగా సదరం క్యాంపులు నిర్వహించకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ సేవలు నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు, కుటుంబ సభ్యులు కర్నూలు, నంద్యాల వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. డివిజన్‌లో ఇప్పటికీ 20వేల మంది దివ్యాంగులు సదరం స్లాట్స్ కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారన్నారు.అధికారులు స్పందించి దివ్యంగుల ఇబ్బందులను గుర్తించి సదరం క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఆయన ఆర్డీఓ భరత్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.మండల అధ్యక్షుడు ప్రసాద్ బాబు, హర్ష, ,పాల్గొన్నారు.

# శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పై అండర్ వాటర్ వీడియోగ్రఫీ

(మొదటి పేజి తరువాయి)

తప్పు ప్లంగిపులు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు జీవనాడీ అయినా శ్రీశైలం డ్యాంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేసి డ్యాముని కాపాడవలసిన బాధ్యత ఉంది.అయితే ఫ్లడ్ సీజన్ ప్రారంభం కావడంతో ఈ ఏడాది కూడా సర్వేల తోటే సరి పెడతారని ప్రజా,రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. **రూ.1.39 కోట్లతో మూడు గేట్ల మెయింటెనెన్స్ పనులు పూర్తి :**శ్రీశైలం డ్యామ్ గేట్లకు మెయింటెనెన్స్ పనులను వేగంగా పూర్తి చేశారు. రూ. 1.39 కోట్ల ప్రత్యేక నిధులతో మూడు గేట్లకు రబ్బర్ సేల్స్,గేట్ల బేస్ ప్లేట్లును మార్చారు.డ్యామ్ నీటిమట్టం 830 అడుగులలోపు ఉన్నప్పుడే మెయింటెనెన్స్ పనులు చేపట్టవలసి ఉంటుంది.ఒక్క అడుగు నీటిమట్టం పెరిగినా మెయింటెనెన్స్ పనులు చేపట్టే అవకాశం లేనందున పనులను పూర్తి చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా శ్రీశైలం జలాశయానికి మేనెలలోనే వరద నీరు ప్రారంభమైంది. **డ్యామ్ కు కొనసాగుతున్న వరద నీరు :** శ్రీశైల జలాశయానికి జూరాల ప్రాజెక్టు నుంచి వరద నీరు కొనసాగుతుంది.మంగళవారం



సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 15,561 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది.జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా కుడి జల విద్యుత్ కేంద్రానికి 1,583 క్యూసెక్కులు ఎడమ గట్టు విద్యుత్ కేంద్రానికి3,605 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో 0.786 మిలియన్ యూనిట్లు,భూగర్భ విద్యుత్ కేంద్రంలో1.669 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 835.50 అడుగులు నీటినిల్వ సామర్థ్యం55.7729టీఎంసీలుగా నమోదైంది.

# నగరంలో హల్‌చల్ చేసిన చైన్ స్నాచర్లు

(మొదటి పేజి తరువాయి)

3తులాల బంగారు చైన్, ఒక తులం పుస్తెల గొలుసు లాక్కెళ్లారు. ఒకరు హెల్మెట్ పెట్టుకుని ఉండగా మరొకరు బైక్‌పై నుండి దిగి మెడలోని చైన్‌ను లాక్కెళ్లారు. సాయంత్రం 6గంటలకు ఫోర్త్ టౌన్ పరిధిలో భాగ్యలక్ష్మి అనే మహిళ వెంకటరమణ కాలనీ నుంచి సంతోష్ నగర్‌లో తమ ఇంటిని చూసుకుని వెళ్లేందుకు వస్తుండగా వెనుక నుండి ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమె మెడలో ఉన్న 2తులాల బంగారును లాక్కెళ్లారు. అదేవిధంగా సాయంత్రం 7గంటల ప్రాంతంలో తాలుక పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లయ్య కాలేజ్ వెనుక భాగంలో ఉన్న అపూర్వ కాలనీలో నివాసముంటున్న లక్ష్మీదేవి వృత్తి రీత్య బ్రాహ్మణకొట్కూరులో టీచర్‌గా పని చేస్తుంది. కాలనీ ఇంటి నుండి పిండిమిషన్ వరకు వచ్చి పిండి మిషన్ ఆడించుకుని వెళుతుండగా వెనుక నుండి ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి 4తులాల బంగారు గొలుసును లాక్కెళ్లారు. ఒకే రోజు మూడు చోట్ల దొంగలు రెచ్చిపోయారంటే ప్రతి స్టేషన్ పరిధిలో ఉన్న క్రైం పార్టీ పోలీసులు, సిసిఎస్ పోలీసులు, బ్లూకోర్ట్ పోలీసులు ఇంతమంది ఉన్నా చైన్ స్నాచర్లు వరుసగా స్నాచింగ్‌లు చేసుకుంటూ వెళుతున్నా వారిని పట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఈ నెలలోనే త్రీటౌన్ పరిధిలో రెండు చైన్ స్నాచింగ్‌లు జరిగాయి. అలాగే తాలుక పిఎస్ పరిధిలో సోమవారం జరిగిన దొంగతనం చూస్తుంటే నగరంలో ఏదైనా ఇరానీ గ్యాంగ్ కానీ..ఇంకేదైనా గ్యాంగ్‌లు..దిగాయా..అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దీంతో ఇంటికి తాళం వేయాలన్నా ఇంట్లో నుండి మహిళలు బయటకు రావాలన్నా బెంబే లెత్తిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు ఎన్ని జరిగినా పోలీసులు వారిని పట్టుకోవడంలో విఫలమవుతున్నారని, పోలీస్ యంత్రాంగం నిద్రమత్తులో తూగుతున్నారా అనే అనుమానాలు నగర ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి. పోలీసులు మాత్రం దొంగలను పట్టుకుంటే లాయర్లు వచ్చి సెర్చ్ వారెంట్ వేసి దొంగలను విడిపించుకెళుతున్నారని అందుకే మేము దొంగలను పట్టుకోవడంలో దృష్టి సారించలేకపోతున్నామని కొంతమంది సీనియర్ క్రైం పార్టీ పోలీసులు చెబుతున్నారు. దీనిపై జిల్లా పోలీస్ బాస్ ఏవిధంగా స్పందించి న్యాయం చేస్తారో వేచి చూడాలి.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డుకు దూరం

(మొదటి పేజి తరువాయి)

నందికొట్కూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిరాశే మిగిలిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బ్రాహ్మణకొట్కూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 581 మార్కులు సాధించిన విద్యార్థినీ, వడ్డేమాన్, బిజినవేముల, దామగట్ల, కొణిదెల, కోట పాఠశాల, ప్రభుత్వ బాలురు, బాలికల పాఠశాలలోవిద్యార్థినీ,విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దీటుగా ప్రతిభ కనబరిచిన అవార్డులు దక్కకపోవడం శోచనీయం. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించకుండా ప్రైవేటు పాఠశాలకు పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసమని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపేరుకే ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్నామంటూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, మెగా పేరెంట్స్ మీటింగ్‌లు పెట్టి విద్యాభివృద్ధికి తాము తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించడం తప్పా ఇలాంటి ప్రతిభా పురస్కారాలకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పనికిరారా అంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. దీన్ని బట్టి ప్రభుత్వం ఉచిత విద్యను అందించే హక్కునుండి తప్పుకునే ప్రయత్నంలో భాగంగానే ప్రైవేటు విద్యను ప్రోత్సహించడమే స్పష్టమని తెలుస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేటు ,కార్పోరేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులకే ప్రతిభ అవార్డులు దక్కడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు . షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డు ప్రైవేట్ పాఠశాలకే దక్కడంతో గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. గ్రామీణ ప్రాంతాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డుల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డు మరియు నగదు పురస్కారాలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకే దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు విద్యా శాఖ మంత్రికి పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. అప్పుడే ప్రభుత్వ విద్యకు విలువ దక్కుతుందని భవిష్యత్తులో పాఠశాలలో నిర్వీర్యం కాకుండా ఉండాలంటే తక్షణమే స్పందించాలని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అమరావతి మహిళలను కించపరిచిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం మహిళలు రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. మహిళల జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ మాట్లాడుతూ వైసిపి పేటీయం బ్యాచ్ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుందన్నారు. ఇలాంటి పాలన గత ఐదేళ్లు చూసిన తర్వాతనే ప్రజలు వైసిపిని సాగనంపారని ఇప్పటికైనా వైఎస్ జగన్ బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. తల్లికి, చెల్లికి విలువ ఇవ్వని వ్యక్తికి మహిళల విలువ ఏం తెలుస్తుందని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి అమరావతి రైతులు 30వేల ఎకరాలు త్యాగం చేస్తే ఆ మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కొమ్మినేనిని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. వైఎస్ భారతిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామన్నారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి, టిడిపి నగర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, నియోజకవర్గ అధ్యక్షురాలు మారుతి శర్మలు మాట్లాడుతూ అమరావతి మహిళలను అవమానిస్తే ఆడజాతిని అవమానించినట్లేనన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా మహిళల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. సిఎం చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే చూస్తూ ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, వీరిపై చర్యలు తీసుకోకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రమణమ్మ, మాజీ కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# పాకెట్ పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**– కమీషనర్ రవీంద్రబాబు**



**పనులను పరిశీలిస్తున్న కమీషనర్ రవీంద్రబాబు**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలోని హంద్రీ నది ఒడ్డున డంప్ తొలగించి నిర్మిస్తున్న పాకెట్ పార్కు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాకెట్ పార్కు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు హంద్రీ నది ఒడ్డున ఉన్న డంప్ తొలగించామని, ఆ స్థానంలో రూ.10లక్షలతో పాకెట్ పార్కు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఫెన్సింగ్, గ్రావెల్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని పచ్చదనం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు కమీషనర్ వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిష్కార పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈలు కృష్ణ లత, గంగాధర్, టీపిఈలు మహేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయమం చేయడం వల్ల వ్యాధులు నివారించవచ్చు



**మాట్లాడుతున్న డాక్టర్ మహేశ్వర ప్రసాద్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజు అరగంట నడక లేదా వ్యాయామం చేయడం వల్ల అసంక్రమిత వ్యాధులను నివారించవచ్చని పిఓ ఆర్‌బిఎస్‌కె అండ్ ఎన్‌సిడి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ అన్నారు. ప్రపంచ అధిక రక్తపోటు మాసోత్సవాలలో బాగంగా మంగళవారం నగరంలోని రైల్వే స్టేషన్ నందు అసంక్రమిత వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ శారీరక వ్యాయామం లేకుండ కూర్చుని పని చేస్తే ఆరోగ్యం పాడవుతుందని, జీవన ఆహార శైలిలో వచ్చిన మార్పులతో ఎక్కువ మంది అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్‌తో పాటు ఇతర వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. అనంతరం రైల్వే ఉద్యోగులకు, ప్రయాణికులకు రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. తదనంతరం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు నర్సింగ్ విద్యార్థినులకు చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. యుపిహెచ్‌సి మార్కెట్ యార్డు వైద్యాధికారి డాక్టర్ నాగ సౌమ్య, డిస్ట్రిక్ట్ ఫ్లరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్, ఆర్‌కెఎస్‌కె కన్సల్టెంట్ మల్లికార్జున, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ మంజుల, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలను అవమానపరిస్తే ఉపేక్షించేది లేదు



**ర్యాలీలో పాల్గొన్న మహిళలు**

**కల్లూరు, మేజర్ న్యూస్ :** ఆడబిడ్డలను అవ మానపరిస్తే ఉపేక్షించే ది లేదని పాణ్యం నియోజకవర్గ మహిళలు అన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆద్వ ర్యంలో మాధవినగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అమ్మ హాస్పిటల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓ దినపత్రిక పత్రికలను దగ్ధం చేశారు. మహిళలను అత్యంత జుగుప్సాకరమైన భాషలో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు వైఎస్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగా దివ్యౌషదం

**– నగరపాలక మేనేజర్ చిన్న రాముడు**



**యోగా చేస్తున్న మేనేజర్ చిన్నరాముడు, విద్యార్థులు**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన దివ్య ఔషదమని నగరపాలక మేనేజర్ యన్ చిన్న రాముడు తెలిపారు. మంగళవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా–ఖజానా వద్ద స్ట్రీట్ యోగా కార్యక్రమానికి ఆయన హాజరై ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలను నిత్యం ఆచరించాలన్నారు. ప్రజలకు యోగాపై మరింత అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నగరంలో ప్రతి సచివాలయ పరిధిలో ఉచిగ యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నగర ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోచ్‌లు అవినాష్ శెట్టి, మునిస్వామి, అక్షర తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**హక్కుల గురించి వివరిస్తున్న దృశ్యం**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని, వాటిని చేయడం వల్ల ఆడ పిల్లల ఆరోగ్య, భవిష్యత్తు నాశనం అవుతుందని కిషోర్ వికాశం వేసవి సెలవుల కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు వైవీ రమణకుమారి, కె జయంతి, పుష్పావతమ్మ, ఏఎన్ఎం రేణుకలు కిషోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు తెలిపారు. కిషోర వికాశ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామ ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, కిషోర బాలికల తల్లిదండ్రులతో సమా వేశం నిర్వహించి వారితో కిషోర బాలికల భవిష్యత్తును కాపాడతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని వారు తెలిపారు. కిషోర బాలికల హక్కులను, చట్టాలను బాలికలకు, తల్లిదండ్రులకు వివరించి, మీ హక్కులను మీరు కాపాడుకోవాలని, వారి చదువులు మధ్యలో ఆపకుండా కొనసాగి స్తానని వారితో కూడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో కిషోర బాలికలు, వారి తల్లిదండ్రులు, ఆశా కార్యకర్త శ్యామలమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

## 12న నంద్యాల జిల్లాలో షర్మిలమ్మ పర్యటన



**కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి**

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఈనెల 12వ తేదీన నంద్యాల జిల్లాలో పర్యటిస్తుందని, పర్యటనను విజయ వంతం చేయాలని నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోతం చేసేందుకు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఉంటుందని అన్నారు. నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చేందుకు ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేయనుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పతకాలే లక్ష్యంగా ముందుకు సాగండి

**– జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి, రాష్ట్ర యోగ సంఘం ఛైర్మెన్ లక్ష్మీకాంత్ రెడ్డి**



**మాట్లాడుతున్న యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ఔట్‌డోర్ స్టేడియం నందు రెండవ రోజు జిల్లా స్థాయి యోగాసన పోటీలను రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాసరరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండ యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా దినోత్సవ వేడుకలను పెద్ద సంఖ్యలో నిర్వహించడాన్ని అభినందిస్తున్నామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం అందేందుకు దేశ ప్రధాని మోడీ చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ పద్మావతి, కృప, మునిస్వామి, నివేదిత తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి**



**నిరాశ్రయుల సమస్యలు తెలుసుకుంటున్న లీలా వెంకట శేషాద్రి**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నిరాశ్రయుల వసతి గృహంలో నిరాశ్రయులకు అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి అన్నారు. మంగళవారం నగరంలోని ఇందిరానగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు. అక్కడున్న వారిని వారికి అందించే భోజన వసతి సదుపాయాలను గురించి తెలుసుకున్నారు. వసతి గృహానికి సంబంధించిన రిజిస్టర్‌లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని పట్టణ వసతి గృహ నిర్వాహకురాలిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ వెంకట హరినాథ్, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి



**మానవ హక్కుల కమీషనర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీషా పాషా**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషనర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీషా పాషా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మన దేశ సంస్కృతి చాలా గొప్పదని చిన్నతనం నుంచే మహిళలను గౌరవించాలని నేర్పుతారని ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని నమ్మే మన సమాజంలో నేడు అందుకు భిన్నంగా మహిళల మీద రాజకీయాలు చేస్తూ పవిత్రమైన జర్నలిజం వృత్తిలో ఉంటూ మహిళలను వేశ్యలుగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. మహిళా కమీషన్ తరపున మహిళలకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోమంత్రిలు కఠిన శిక్షలు అమలయ్యేలా చూడాలని కోరారు.

## న్యాయవాది గురురాజారావుకు మా కుటుంబం అండగా ఉంటుంది...

**– రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు తిప్పి కొట్టడం ఖాయం**

**– న్యాయవాదిని ఎమ్మెల్యే దంపతుల పరామర్శ**



**న్యాయవాది కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దంపతులు**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** అధైర్య పడొద్దు తమ కుటుంబం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ లీగల్‌సెల్ నాయకులు న్యాయవాది గురు రాజారావుకు భరోసా ఇచ్చారు. మంగళవారం మంత్రాలయం మాలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆరు లక్షల వర్గీయులు దాడి లో తీవ్రంగా గాయపడిన వైసీపీ లీగల్‌సెల్ నాయకులు ఎమ్మిగనూరులోని గురురా జారావును స్వగృహానికి వెళ్ళి ఎమ్మెల్యే దంపతులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాడి జరిగిన విషయాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం కోటం ప్రభుత్వం అమలు పర్చడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని పతనమవడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ భీమిరెడ్డి, మండల నాయకులు బూదూరు మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# డిప్యూటీ సీఎం ఇంటిపేరు 'కొణిదెల'తో ఆ గ్రామానికి పట్టిన అదృష్టం

- కొణిదెల గ్రామానికి రూ.50 లక్షల నిధులు మంజూరు
- డిప్యూటీ సీఎం సొంత నిధులతో గ్రామాభివృద్ధి



డీఆర్వో, అధికారులతో చెక్కును అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని ఒక గ్రామానికి 'కొణిదెల' ఇంటి పేరుతో ఆ గ్రామానికి అదృష్టం పట్టిందని చెప్పొచ్చు. ఇక అందరూ తమ గ్రామాలకు నేతల ఇంటిపేర్లు మార్చుకుంటే నిధులు మంజూరై తమ గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని గ్రామాల ప్రజలు గుసగుసలా డుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే నంది కొట్కూరు మండలంలో ఉన్న కొణిదెల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ తన సొంత నిధుల నుంచి రూ. 50లక్షల చెక్కును మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి, సెక్షన్ సూపరింటెండెంట్‌లకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈనిధులను గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాల్సిందిగా సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందికొట్కూరు శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కోరిన మేరకు తమ ఇంటిపేరు కలిగిన కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెంటనే స్పందించారు. స్వయంగా తన వ్యక్తిగత నిధుల నుంచి రూ. 50లక్షలు మంజూరు చేస్తామని హామీనిచ్చి అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. అలాగే గ్రామానికి పూర్తిస్థాయి మౌళిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థనల ప్రకారం, ప్రస్తుతం గ్రామంలో ఉన్న 20కెఎల్, 60కెఎల్ ట్యాంకులు చాలా పాతవిగా ఉండడం, వాటి నిర్వహణ కష్టంగా మారడం వల్ల నీటి సమస్యలు తలెత్తుతు న్నాయని నివేదికలు అందినట్లు పేర్కొన్నారు. ఈసమస్యను పరిష్కరించేందుకు , సింగిల్ విలేజ్ స్కీం కింద 90కెఎల్ సామర్థ్యం గల ఓహెచ్ ఆర్ ట్యాంకు ఏర్పాటు చేయడమే కాకుండా గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి మౌళిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొం దించ బడ్డాయని కలెక్టర్ వివరించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచెర్ల గ్రామంలో ఫారంపాండ్స్ నిర్మాణ ప్రారంభ కార్యక్ర మంలో పాల్గొన్న తరువాత నందికొట్కూరు ఎమ్మెల్యే వినతిపై స్పందించిన ఉప ముఖ్య మంత్రి తన సామాజిక బాధ్యతను చాటుతూ తన పుట్టిన ఇంటిపేరుతో ఉన్న గ్రామం అభివృద్ధికి ముందుకు వచ్చారని ఇది ఒక ప్రేరణాత్మక చర్యగా నిలిచే అవకాశం ఉందన్నారు. డీఆర్వో రాముచాయక్, ఏఓ రవికుమార్, సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**




ఎస్పీ విక్రాంత్ పాటిల్,కమాండెంట్ దీపిక పాటిల్‌ను సన్మానించిన దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. మంగళవారం నగరంలోని ఎస్‌పిపి క్యాంపులో ఏర్పాటు చేసిన వేసవి బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరై పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం క్రీడల్లో సాధన చేస్తే వాటి ద్వారా వచ్చే ప్రశంసప్రతాల వలన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన సెకండ్ ఏపిఎస్‌పి బెటాలియన్ కమాండెంట్ దీపిక పాటిల్ మాట్లాడుతూ తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని అందులో రాణిస్తే నిత్యం ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. బాలుర విభాగంలో ఈగల్ జట్టు గెలుపొందగా బాలికల విభాగంలో లేకర్స్ జట్టు విజయం సాధించింది. బాలుర జట్టులో ద్వితీయ స్థానంలో బుల్స్ సాధించగా బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో హూప్ స్టార్ జట్లు సాధించినట్లు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు దాదాబాష, ముస్తాహిర్ బాషలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ శిక్షకులు పాండురంగవవు, వినయ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో సంగీత దర్శకుడు కీరవాణి



ఆలయం బయట రాజగోపురం వద్ద కీరవాణితో శ్రీశైలం సీఐ

**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి మంగళ వారం దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీ ర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీశైలం సీఐ జీ.ప్రసాదరావు ఉన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**అభిమానుల నడుమ కట్ చేసిన ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాజకీయ రంగంలో, సినిమా రంగంలో తిరుగులేని నాయకుడు పద్మ విభూషణ్ నందమూరి బాలకృష్ణ అని ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాల కృష్ణ జన్మదినం సందర్భంగా స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో అభిమానుల నడుమ భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి వారసుడుగా కాకమ్మ కాంత సినిమా నుంచి ప్రారంభమైన సినిమా జీవితం అఖండ 2 వరకు తిరుగులేని విధంగా రారాజుకా నందమూరి బాలయ్య అన్నారు.రాజకీయ రంగంలో హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, మరోపక్క నందమూరి బసవతారక పేరిట ఉన్న వైద్యశాల నుండి ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఎమ్మిగనూరులో అతి త్వరలోనే ఎన్టీఆర్, మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాయలసీమ ప్రాంత బిడ్డగా సినిమా రంగంలో మీసాలు మెలిసిన, తోడ కొట్టడం అది నందమూరి వంశానికి దక్కుతుందన్నారు. నందమూరి బాలకృష్ణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, నందమూరి బాలకృష్ణ అభిమానులు బుగిడె నాగరాజు, రంగస్వామి గౌడ్, తెలుగు రాముడు, తురేగల్ నజీర్ అహమ్మద్, మహేంద్ర, ఈరన్న, దాదా సాహెబ్, బందే నవాజ్, ఫారూక్, వహిద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి అభిమానులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే బీవీ

# బాల్య వివాహాలను ప్రోత్సహించకండి...

**పిల్లల జీవితాలను నాశనం చేయకండి**

**కొత్తకోట సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** చిన్నతనంలో ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేసి, వారి జీవితాలను నాశనం చేయకూడదని కొత్తకోట సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో కిషోరి వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కిషోరి బాలికలతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు వెంకటాపురం రాజేశ్వరి, వి.బొంతిరాళ్ళ ఉషారాణి, గుమ్మకొండ నాగశ్రీనివాసదేవి, వెంకటేశ్వరమ్మ, అబ్బిరెడ్డిపల్లె విజయలక్ష్మి, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సుగుణమ్మ, ఎంఎస్‌కె శ్రావణి, గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సూపర్‌వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న కిషోరి బాలికలు

# మంత్రిని కలిసిన కో..ఆపరేటీవ్ సోసైటీ చైర్మెన్



మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వరరావు యాదవ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా కోఆపరేటీవ్ సోసైటీ చైర్మన్‌గా ఎన్నికైన నాగేశ్వరరావు యాదవ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు పోతురాజు రవికుమార్‌తో పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలి ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

# సంజామల సచివాలయంలో కిషోరి వికాసం కార్యక్రమం



**సంజామలమేజర్,న్యూస్ః** సంజామలలోని సచివాలయంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌమర బాలికలకు బాల్య వివాహాల గురించి వాటి చట్టాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయితీ కార్యదర్శి రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్ బాలాజి, ముదిగేడు మహిళా సంరక్షణ అధికారి గౌశియాబి, సంజామల ఎం.ఎస్.కె రసూల్‌బి, అంగన్‌వాడి కార్యకర్తలు సువర్ణ, దస్తగిరమ్మ, కంబక్క, ఆయాలు, కిశోర బాలికల తల్లులు పాల్గొన్నారు.

# పేడ రంగు త్రాగి మహిళ ఆత్మహత్య



మృతి చెందిన లక్ష్మీదేవి

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు పట్టణానికి చెందిన కటికాల లక్ష్మీదేవి (55) అనే మహిళ పేడ రంగు తాగి మృతి చెందిన సంఘటన అవుకు పట్టణంలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది జనార్థన్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని కేడీసీసీ బ్యాంకు దగ్గర నివాసం ఉంటున్న కటికాల లక్ష్మీదేవి కుటుంబ సమస్యల కారణంగా పేడ రంగు కలుపుకొని త్రాగడం జరిగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇవ్వగా సకాలంలో అక్కడకు చేరుకున్న సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త పుల్లయ్య గత కొద్దికాలమే మృతి చెందాడు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఇష్టమైతే తెదేపాలో ఉండండి.. కష్టతరమైతే వెళ్లిపోండి

- నందవరం తెదేపా నాయకులు ఖాశీంవలి మాధవుడికి తెగేసి చెప్పిన వైనం
- అన్ని వర్గాలను ఆదుకున్న బివి పై బురదజల్లడం మానుకోవాలి
- దేశాయ్ రాజీనామా పై అధిష్టానం చూసుకుంటుంది .. మాజీ జెడ్పిటిసి ఈరన్న గౌడ్
- నందవరం తమ్ముళ్లలో రగులుకుంటున్న అంతర్గత విభేదాలు



**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారంతో నందవరం తెలుగుదేశం నాయకుల మధ్య లుకలుకలు మొదలయ్యాయి. కొత్తగా వచ్చిన వారిని ఆందళం ఎక్కిస్తున్నారు అంటూ నందవరం తెదేపా సీనియర్ నాయకులు మాధవరావు దేశాయి తన రాజీనామాను అందిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఒకసారిగా నందవరం మండలంలో నిగురు గప్పిన నిప్పులా ఉన్న అంతర్గత విభేదాలు బయటపడ్డాయని తమ్ముళ్లు మాట్లాడిన మాటల తీరును అద్దం పడుతుంది. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర రెడ్డి ఎవరి దయా దక్షిణాలతో గెలవలేదని ఆయన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే పథకాల గురించి ప్రజలకు ఎన్నికల ముందు ఉంచడం తోనే గెలుపును అందుకున్నరంటూ నందవరం క్లస్టర్ వన్ ఇన్చార్జి కాసిం వలి రాజీనామా ప్రకటించిన మాధవరావు దేశాయ్ తెలుసుకొని మాట్లాడాలి అన్నారు మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ నందవరంలో తాను ఒక్కటే కష్టపడితే 1500 మెజార్టీ రాలేదన్నారు. ఇందులో మరికొందరు సీనియర్ నాయకులు చేపట్టిన ప్రచారం కూడా ఉందని గమనించుకోవాలన్నారు. తనకు ఇష్టమైతేనే పార్టీలో కొనసాగాలని లేకపోతే పార్టీ ని వీడచ్చని పేర్కొవడం గమనార్హం. బివి కుటుంబానికి డబ్బు ఉన్నవారు, డబ్బు లేని వారు అన్నది తారతమ్యం ఉండదని గమనించుకుంటే మంచిదన్నారు. బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఎదిగేందుకే కురువ కులానికి చెందిన మల్లయ్యకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ కులాలకు తగు న్యాయం చేయాలని సంకల్పంతో బీవీ ముందుకు పోతున్నారు అన్నారు. ఇలా పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. ఇది ఇలా ఉండగా మరో సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి ఈరన్న గౌడ్ మాట్లాడుతూ కుటుంబం అన్నాక అలకలు బుజ్జగింపులు ఉంటాయని, అలాంటివి మా నాయకుడు బివి చూసుకుంటారే కానీ ఎవరిని పార్టీ నుండి దూరం చేసుకోరని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మాధవరావు దేశాయ్ రాజీనామా పై పునరాలోచించుకుని నందవరం తెలుగుదేశం కుటుంబంలో ఒకడిగా ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తామన్నారు. టిడిపి నాయకులు, నాగరాజు గౌడ్ ధర్మపురం గోపాల్, చిన్న రాముడు, రైస్ మిల్ నారాయణరెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల నుండి రైతులను కాపాడండి

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి



జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం ఇస్తున్న హేమసుందర్‌రెడ్డి, బీజేపి నాయకులు

**డోన్, మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాల వినియోగం వల్ల రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని, నకిలీ విత్తనాల భారి నుండి రైతాంగాన్ని కాపాడేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టాలని కోరుతూ మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా విత్తన ఉత్పత్తికి చాలా ప్రాముఖ్యత కలిగి ఉందని, మన విత్తనాలు నాలుగు రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయనీ, దీంతో నంద్యాల జిల్లాలో విత్తనాలకు మంచి డిమాండ్ ఉందని, దీనిని కొందరు అక్రమార్కులు అదునుగా చేసుకొని నకిలీ విత్తనాలు ప్యాకింగ్ చేసి రైతులకు అంటగడుతున్నారని తెలిపారు. నకిలీ విత్తనాలను పొలాలలో విత్తుకొని రైతులు లక్షల రూపాయలు నష్టపోతున్నారన్నారు. కావున జిల్లాలో నకిలీ విత్తనాలు తయారుచేసే వారిపై కఠినచర్యలు తీసుకొని, చట్టపరంగా శిక్షించాలని ఆయన కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, బీజేపి నాయకులు పాల్గొన్నారు.

# టోపుల ఎల్లమ్మకు మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, కుటుంబ సభ్యులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని యాదరాళ్ళ గ్రామ సమీపంలో ఉన్న శ్రీటోపుల ఎల్లమ్మ తల్లికి మంగళవారం బోనాల సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతాంగం చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. అనంతరం మద్యాహ్నం 1:00 గంటలకు అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం, అలాగే రాత్రి 8:00 గంటలకు యాదరాళ్ల గ్రామంలో చెక్కభజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహకులు ఉప్పరి కృష్ణ పేర్కొన్నారు.

# మహిళల పై అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా నేతలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ మహిళా విభాగం నేతలు ఆరోపించారు. మంగళవారం మహిళా విభాగం నేతలు నిరసన ర్యాలీ నిర్వహించి బొమ్మలసత్రం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాతమ్మలు మాట్లాడుతూ ఎన్నికల ముందు బహిరంగ సభల్లో కూటమి నేతలు మహిళల పట్ల బాధ్యతతో భద్రత కల్పిస్తామని మోసపు వాగ్దానాలని చెప్పి నేడు మహిళలను, చిన్నారులను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. జిల్లాలో ముచ్చుమర్రి గ్రామంలో చిన్నారిపై జరిగిన ఘటనపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, హోం మంత్రి అనిత రెడ్ బుక్ రాజ్యాగాన్ని అమలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఇదే విధంగా కూటమి ప్రభుత్వం తమ నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కొవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీఎస్‌సీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళరెడ్డి, మాజీ దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బేరి శోభారాణి, కౌన్సిలర్లు పున్నా రాజేశ్వరి, అనురాధారెడ్డి, రాజ్యలక్ష్మి, సావిత్రమ్మ, కోఆపర్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న అభిమానితో తెదేపా నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, హిందూపురం ఎమ్మెల్యే, తెలుగు చలనచిత్ర నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. మంగళవారం నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పేరపోగు రాజు ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, ఎండిఓ మీటింగ్ హాల్ నందు రక్తదాన శిబిరం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్ర మానికి తెదేపా జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బత్తిన వెంకటరాముడులు హాజరయ్యారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను నాయకులు కట్ చేశారు. తమ అభిమాన నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆ భగవంతుడిని ప్రార్థించారు.



తిక్కారెడ్డికి కేక్‌ను తినిపిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

# న్యాయవాది పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి



నాలుగు స్తంభాల వద్ద రాస్తారోకో చేస్తున్న న్యాయవాదులు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు న్యాయవాది గురురాజారావుపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుబాబు డిమాండ్ చేశారు. సోమవారం న్యాయవాది దాడికి నిరసనగా, న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాలుగు స్తంభాల వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, న్యాయవాది గురురాజారావుపై కొంతమంది దుండగులు దాడి చేసి ఆయనపై హత్యాయత్నానికి పాల్పడడం జరిగిందన్నారు. దాడికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు ఆర్డీఓ భరత్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు రవి కుమార్, సూరజ్ నబీ, న్యాయవాదులు ఎల్లారెడ్డి, సత్యనారాయణ, వెంకటరాముడు, చంద్రశేఖర్ నాయుడు, పంపాపతి, తుంబళ్ల నాగేష్, కృష్ణయ్య, నారాయణస్వామి, ప్రసాద్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, మల్లికార్జున, సురేంద్రకుమార్, రంగస్వామి, రవిప్రకాష్, సోమప్ప, లక్ష్మణరావు, జగదీష్, నాగలక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సాంబశివ, పాల్గొన్నారు.

# న్యాయవాదుల పై దాడులు దారుణం

## – నేడు న్యాయవాదుల విధులు బహిష్కరణ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** న్యాయవాదులపై దాడులు చేయడం దారుణమని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పాలూరు రవి గువేరా, కర్నూలు జిల్లా న్యాయవాదుల సంగం అధ్యక్షులు పి హరినాథ్ చౌదరి, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు అన్నారు.



మంగళవారం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో న్యాయవాది గురు రాజారావుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. న్యాయవాది గురు రాజారావుపై దాడి చేసిన నిందితులు ఎంతటివారైనా వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు నిరసనగా నేడు బుధవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించాలని న్యాయవాదుల సంఘం నిర్ణయించినట్లు తెలిపారు.

సూర్య www.suryaa.com

బుధవారం | 11 జూన్ 2025

# ఎంఆర్‌పిఎస్ తోనే మాదిగలకు ఆత్మగౌరవం



మాట్లాడుతున్న ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ఎంఆర్పీఎస్ తోనే మాదిగలకు ఆత్మగౌరం దక్కింద ని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సుమాల ఆంధ్ర య్య,అన్నారు. మంగళవారం మండల కేంద్రమైనగోనెగండ్లలోని ఎంఆర్పీఎస్ కార్యాలయం నందు ఎంఆర్పీఎస్ పునర్నిర్మాణ జూలై 7న పార్టీ ఆవిర్భావ దినోత్సవం చేపట్టే కార్యక్రమాల గురించి నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంకు ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహాదేవ ఆధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంఆర్పీఎస్ ఆధినాయకుడు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీక రణ వచ్చిందని వారు అన్నారు. ఎంఆర్పీఎస్ ను గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు గాను గ్రామ కమీటీలు ఏర్పాటు చేయాలన్నారు. జూలై 7న పల్లెలలో ఎంఆర్పీఎస్ జెండా ను అవిష్కరింపజేయాలని గ్రామాలలో పండుగ వాతవరణ తీసుకురావాలన్నారు. ఈ కార్య క్రమంలో లక్ష్మన్న, అడివన్న, గంజల్లయ్య, మదుసూదనరావు. చంద్ర, మేకలన్న, కౌలుట్ల, రాజేష్, రంగస్వామి, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

# యాప్ ఆధారిత మెరుగైన మొబిలిటీ సేవలు

**ఎమ్మిగనూరు,టౌన్ మేజర్‌న్యూస్ :** రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మెరుగైన మొబిలిటీ సేవలు అందిస్తుందని రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 9 మిలియన్లకు పైగా ఉద్యోగాలు సృష్టించిందని, విస్తరణతో కొత్తగా లక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టించి, స్థాని కులకుఆర్థిక స్వాతంత్ర్యం,సౌకర్యవంతమైనసంపాదన సామర్థ్యాన్నిఅందించాలన్న లక్ష్యంగా నిర్దేశించుకుందని అన్నారు. నంద్యాల, తాడిపత్రి, చిత్తూరు, మదనపల్లె, ఒంగోలుతో పాటు మరో 9 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలు ప్రారంభించిందని వివరించారు. ప్రజలకు నమ్మదగిన రవాణాసేవలు మరింతసులభంగా అందుబాటులోకి తీసుకురావడం తో పాటు వారు తమ పట్టణాల్లో చక్కగా ప్రయాణించగలిగే విధానాన్ని మెరుగుపరచడానికి దోహద పడుతుందని అన్నారు.స్థానికులు రాపిడోయాప్ పై ఆధారపడుతూ పనికి వెళ్లడం, సమీపంలోని ప్రజా రవాణా కేంద్రాలను సులభతరంగా చేరుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

# కుటుంబ సమస్యలతో హెడ్ కానిస్టేబుల్ మృతి



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని ట్రాపిక్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు 57 సంవత్సరాలు. కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నగరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే .. గతంలో ఏఆర్ కానిస్టేబుల్ గా ఉన్నా ఆయన సివిల్‌లోకి మారి ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. జి వెంకటేశ్వరరావు సోమవారం కుటుంబ సమస్యల కారణంగా పెద్ద మార్కెట్ వద్ద మయూరి హెూమ్స్‌లో నివాస ముంటున్నాడు. సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాలాజీ హెూటల్లో రూము తీసుకొని గడ్డి మందు తాగి ఆత్మ హత్యకు పాల్ప డ్డాడు.వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులు వెంటనే మెడికల్ హాస్పిటల్‌లో ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వెంకటేష్ రావుకు భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు భార్య లింగమ్మ ఇచ్చిన ఫిర్యా దు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు




బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అభిమాన సంఘం సభ్యులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ జన్మదిన వేడుకలను మంగళవారం అఖిల నంద మూరి బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక శ్రీరామ టాకీస్‌లో కేక్‌ను కట్ చేసి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అఖిల నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు నాగేష్, అన్నమయ్య, మధు, టిస్టాల్ కాశీం, రాజు, సోమప్ప, ఖాజాహుస్సేన్, సూరి, అయ్యస్వామిలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన నాయకులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త సురేంద్ర గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబానికి నంద్యాల టీడీపీ, జనసేన సమన్వయ కర్త సుధాకర్ ఆర్థిక సహాయం చేశారు. మంగళవారం గుంతకందాల గ్రామానికి వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని కోరారు.జనసేన నాయకులు పబ్బతి రవి, సందీప్, మార్టిన్ అశోక్, ఎర్రసాని మహేష్, మహానంది మండల నాయకులు ప్రవలిక, సుకన్య, గుంతకందాల జనసేన నాయకులు మల్లికార్జున, తేజ, చంద్రనాయక్, నవీన్, మల్లి నాయక్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్వాడి సూపర్వైజర్ దస్తగిరమ్మ అన్నా రు. మంగళవారం దొమ్మర కాలనీ సచివా లయం, తోమ్మంద్రు వీధి సచివాలయం వారు కలిసి పట్టణంలోని ఎద్దుల పాపమ్మ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ దస్తగిరమ్మ బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, నష్టాల గురించి కిశోర బాలికలకు వారి తల్లులకు వివరించారు. కిషోర్ వికాస శిక్ష ణ కార్యక్రమం మంగళవారంతో ముగిసిం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ఓబులమ్మ,మహిళా పోలీసులు ఉషా రాణి, వరలక్ష్మి అంగన్వాడి టీచర్లు లక్ష్మీదేవి, నరసమ్మ, వేణమ్మ,బద్రున్,సుశీల, విజయ, అరుణ తదితరులు పాల్గొన్నారు.బాల్యవివా హాలను అరికట్టే బాధ్యత అందరిపై ఉంది: బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత అందరిపై ఉందని అంగన్వాడి సూపర్వైజర్ పార్వతిఅన్నారు.మండలంలోనిఆర్. కృష్ణాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమం లో భాగంగా అవగాహన కార్య క్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా వచ్చే పరిణామాలు గురించి, పరిశుభ్రత గురించి, పోక్సో ఆక్ట్ గురించి, సైబర్ నేరాల గురించి, చదువు పరిశుభ్రత వీటి పైన కిశోర బాలికలకు, తల్లులకు అవగాహనకల్పించారు.గ్రామసర్పంచ్ సుభద్రమ్మ, డాక్టర్ శివకుమార్, ఏఎన్ఎం, ఆశాలు , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టడం కోసమే కొమ్మినేని అరెస్టు

**ఆడపడుచులకు అన్నగా జగనన్న పాలన అందింది**

**అనంతపురం బాలిక దహన సంఘటన మరిపించే యత్నమే సాక్షి పై దాడులు ..కూటమిపాలనపై గడ్డం విమర్శలు**



**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో కూటమిపాలన ప్రజలను మభ్య పెట్టే పనిలో చూపినంత శ్రద్ధ, ఎన్నికల ముందు హామీలు నెరవేర్చ డంలో చూపడం లేదు కానీ అక్రమ అరెస్టులతో అనంతపురం జిల్లా బాలిక దహనంపై ఉన్న సమస్యను పక్కదోవ పట్టించే యత్నంలోనే సాక్షి న్యూస్ఈరోజు కొమ్మినేని పై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం జరిగిందంటూ వైఎస్ఆర్సి పి రైతు సంఘం రాష్ట్ర విభాగ నాయకులు గడ్డం నారాయణరెడ్డి కూటమిపాలననువిమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు కానీ.. మహిళా సంక్షేమ సారధి జగనన్న కుటుంబం పై బురదజల్లే పనినిపెట్టుకున్నారుఅని ఆరో పించారు.ఏడాది కాలంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించకుండా సాక్షి డెబిట్ లో కొమ్మినేని మహిళలపై వ్యాఖ్యలు చేశారంటూ ఆయన చెప్పిన క్షమాపణలు కూడా పక్కనపెట్టి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలు తిరగబడు తుంటే ప్రజలను మభ్య పెట్టడంలోనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నా రంట మండిపడ్డారు. 2019 కంటే ముందుగా పాలన కొనసాగించిన చంద్రబాబు నాయుడు రైతుల అప్పులను రుణమాఫీ కింద సగం తీర్చి సగం తీర్చలేదని ఇప్పటి ప్రభుత్వంలోనైనా రైతులను అప్పుల బారి గట్టు ఎక్కించాలన్నారు. రాయలసీమలోని ఆదోనిడివిజన్లో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా రైతులనుముంచుతున్న పాలకులు తుంగభద్రలో ముంచేస్తున్నార న్నారు. వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ, జి ఆర్ పి ప్రాజెక్టు, తుంగ భద్ర దిగువ కాలనీ ఆధునికరణ చేపట్టి రైతులకు సాగునీరు అందించాలన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి ఏమీ చేయకుండానే ఏడాది పాలన కొనసాగించి వైసిపి నాయకులు అక్రమ అరెస్టులు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. కనీసం మరో నాలుగేళ్లయిన ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమరపరి చి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల ను ఆదుకోవాలని అన్నారు. తెలుగుదేశం నాయకులు సాక్షి ఎండి వైయస్ భారతమ్మ పై కూడా నోటితో మాటరాని మాటలు మాట్లాడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసం ఉన్నారు. మహిళలపై చిత్తశుద్ధి ఉంటే అలాంటి వారిని కఠినంగా శిక్షించే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను పరిగణలోకి తీసుకొని నిందితులను శిక్షారులను చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మంచి పనులు చేస్తూ రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం నమ్మకాన్ని పెంచుకోవాలి కానీ.. నమ్మి గెలిపించిన వారిని నిండా ముంచకూడదని ఎదవ పలికారు.

# జిల్లా దేశీయ ఉత్పత్తిని పెంచేలా బ్యాంకర్లు సహకరించండి

**– ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక ప్రొత్సాహం ఇవ్వాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**




క్రెడిట్ ప్లాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, బ్యాంకర్లు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా దేశీయ ఉత్పత్తి 2024-2025కు రూ.43,630 కోట్ల మేరకు సాధించడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-2026కు రూ.50,711 కోట్ల మేరకు పెంచేలా బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కమ్యూనిటీవ్ కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహరావు, ఎల్‌డీఎం రవీంద్రకుమార్, పరిశ్రమల శాఖ జీఎం జవహర్‌బాబు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, ఏపీఎస్ఈడీడీఎల్ ఎస్ఈ సుధాకర్, జిల్లా నైపుణ్య శిక్షణా అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌బీఐ ప్రతినిధి రామకృష్ణ, కార్మిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, నాబోర్డు డీడీఎం, అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి స్థూల దేశీయ ఉత్పత్తిని పెంచడానికి రానున్న ఐదేళ్ళల్లో చేయాల్సిన ప్రణాళికలతో పాటు 2047 నాటికి ప్రతి ఏడాది 15 శాతం పెంచడం ద్వారా స్వర్ణాంధ్ర సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం తలసరి ఆదాయం మహానంది మండలం ఉందని, అన్ని మండలాలు కూడా తలసరి ఆదాయం పెంచేలా తోడ్పాటును అందివ్వాలని అన్నారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పశు సంపదను పెంచడానికి బ్యాంకర్లు రైతులకు చైతన్యం ఇవ్వాలని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రుణాలు మంజూరు చేసి జిల్లా పారిశ్రామిక రంగంగా పురోగతి సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం విశ్వకర్మ పథకాలకు బ్యాంకర్లు తప్పనిసరిగా చేయూతను ఇవ్వాలని అన్నారు. 100 శాతం సూర్యఘర్ చేయడానికి పాండురంగాపురం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. మహానంది మండలంలో సుగంధ అరటి పండ్లు ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని, ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా నాబోర్డుకు సహకారం అందజేయాలని అన్నారు. అనంతరం వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను బ్యాంకర్లతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.

# కిశోర వికాసం, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నిర్మలమ్మ ఆధ్వర్యంలో కిశోర వికాశం, పౌష్టికాహారం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో గోపీకృష్ణ హాజరై ఆయన మాట్లాడుతూ పౌష్టికాహార ప్రాధాన్యతను, ఆడ పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ ఆడ పిల్ల అన్ని విధాల ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య పౌష్టికాహారం, పండ్లు, కాయగూరలు, గింజలు, పప్పులు, కందమూలాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా బలంగా ఉండవచ్చునని అన్నారు. ఆయా సీజనల్‌లో దొరికే పండ్లు తీసుకోవాలని అన్నారు. బ్యాలెన్స్ ఫుడ్ తీసుకోవాలని, తీపి పదార్థాలు మితంగా తిని ముఖ్యంగా ఫైబర్ ఫుడ్స్, జింక్ ఫుడ్స్ వంటివి తీసుకోకుండా ఉండాలని ఏపీఎం అంబమ్మ తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల, పరిశుభ్రత పట్ల, ఆడ పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

# కిశోరి వికాసంతో బాలిక బంగారు భవిష్యత్తు



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సిబ్బంది నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల,ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని ఎంపీడీవో దశరథ రామయ్య అన్నారు. మంగళవారం స్థానిక అంగన్వాడి సెంటర్లోఐసిడిఎస్ సూపర్వైజర్స్ వరలక్ష్మి రేణుకఅధ్యక్షతన కిశోర వికాసం శిక్షణ కార్యక్రమం చివరి రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేసుకోకూడదని చెప్పారు. 18ఏళ్లలోపు వివాహాలు చేస్తే పోలీస్ స్టేషన్లో గానీ, ఐసిడిఎస్ అధికారులకు గానీ సమాచారం అందించాలని సూచించారు. ముందుగా బింగి పుల్లయ్య దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం సిపిఓ దరగయ్య మాట్లాడుతూప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలాసమగ్రాభివృద్ధిసొంతంచేసుకొనేలాఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. మహిళా సంరక్షణ సిబ్బంది పిల్లల ద్వారా వాళ్ల సామర్థ్యాన్ని వెలికి తీసి డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై వివరించారు ఈ కార్యక్రమంలో పిల్లల సంరక్షణ అధికారి దర్గయ్య వైద్యాధికారి డాక్టర్ తిరుపతి ఏపీఎం సుబ్బయ్య ఏ ఎస్ ఐ సుబ్బయ్య గ్రామ సంరక్షణ అధికారి కుర్షిదభాను,రేవతి అంగన్వాడి టీచర్లు శారద, రాధిక, మంగమ్మ ఏఎన్ఎం జ్యోతి, ఎమ్మె యల్ హెచ్ పి మీన, కిషోరి బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోదించాలి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** దూదేకుల కుల విద్యార్థిని విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోదించాలని రాష్ట్ర టిడిపి దూదేకుల సంఘ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్ అన్నారు. మంగళవారం చైతన్య భారతి హైస్కూల్లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన దూదేకుల విద్యార్థి విద్యార్థినిలకు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా కడప నంద్యాల కర్నూలు జిల్లాల దూదేకుల కులస్తుల సమ్మేలాన్ని నిర్వహించారు. దీనికి మండల దూదేకుల సంఘం అధ్యక్షుడు పెనుగొండ పెదలాలయ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పదవ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన డిపి షఫీ ఉల్లా, కే సింధూర, బి యశ్వంతు, కేబిబి, పి హుస్సేన్ బి ఐదుగురికి ప్రోత్సాహకాలను అందించారు. మంచిమార్కులు సాధించి ఉన్నత చదువులకు వెళ్లలేని విద్యార్థినిలకు సంఘం అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ మాట్లాడుతూ దూదేకుల కులస్తులందరూ తమ పిల్లలను మంచి చదువులు చదివిస్తే మంచి ఉజ్వల భవిష్యత్తుఉంటుందన్నారు. విద్యాలయాల కరస్పాండెంట్వాసవి దస్తగిరి మాట్లాడుతూ, దూదేకుల కులస్తులు విద్యార్థులు, విద్యార్థినులు చదువులో ప్రాధాన్యత కలిగి ఉన్న వారికి తమ పాఠశాలలో రాయి



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ బాబాన్

తీలు ఇస్తున్నామన్నారు. అలాగే ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అందరికీ భారీ ఎత్తున ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందన్నారు. నంద్యాల వాసులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. దూదేకుల కులస్తులకు రాజకీయంలో చోటు కల్పించాలని ముఖ్యంగా రాజకీయంగా ఎదగాలని అభివృద్ధి చెందుతారన్నారు. ఈసమావేశంలో నవతా బ్రహ్మయ్య,కాసిం గౌరవాధ్యక్షులు రంగయ్య, ఆలమూరు దస్తగిరి, కడప జిల్లా నాయకులు హుసేని, బాబయ్య నంద్యాల జిల్లా ఎంప్లాయిస్ అధ్యక్షులు రంగయ్య నాగ శేషు చిన్న పీరయ్య అక్బర్, బషీర్, టీచర్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బాక్సింగ్ విజేతలకు అభినందన

**క్రీడలలో నిరంతర సాధనే విజయ రహస్యం.. డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాలటౌన్,మేజర్ న్యూస్ :**గత ఆదివారం కోవెలకుంట్లలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ నిర్వహణలో జరిగిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్లో నంద్యాల పట్టణానికి చెందిన 11 మంది బాలలు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన బాలలు సర్దార్, షానవాజ్ ఖాన్ శిక్షణలో తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కర్నూలు ఉమ్మడి జిల్లా ఒలింపిక్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ విజేతలకు జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూనిరంతర సాధనక్రీడలలో విజయానికి కీలకమన్నారు. సబ్ జూనియర్ జిల్లా స్థాయి విజేతలు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నంద్యాల జిల్లాలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహబూబ్ బాషా, ఫయాజుద్దీన్ లకు బాక్సింగ్ క్రీడ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో



లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోచ్ లు సర్దార్, షానవాజ్ ఖాన్, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కళారాధన సంయుక్త కార్యదర్శి డి సి పి శర్మ, కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

**పతకాలు సాధించిన బాలలు:** మంజునాథ్ చిన్నలాలు గోల్డ్ మెడల్స్ సాధించగా, శశిధర్ రెడ్డి, తన్వీర్, ప్రణీత్, ప్రణతి సాయి సిల్వర్ మెడల్స్ సాధించారు. అజయ్ రాజు, నవనీత్, నవనీత్, మణికంఠ, మహీధర బ్రాంజ్ మెడల్స్ అందుకున్నారు.

# ముగిసిన కిషోర బాలికల మాసోత్సవాలు

**ఉయ్యాలవాడ, మేజర్న్యూస్ :** కిషోర్ బాలిక వికాశంపై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మాసోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమాన్ని స్థానిక 4వ అంగన్వాడీ కేంద్రం నందు ఏర్పాటు చేశారు. కిషోర బాలికల విద్యావికాశం, సమగ్ర అభివృద్ధిపై మహిళా పోలీస్ సరస్వతి వివరించారు. అనంతరం కిషోర బాలికలకు వారి విద్య, అరోగ్య అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు, అంగన్వాడీ టీచర్లు గురులక్ష్మి, విజయలక్ష్మి, కాశింబీ, రాజేశ్వరమ్మ, ఫకూర్బీలు పాల్గొన్నారు.



## చిన్నకడుబూరులో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం



**పెద్దకడుబూరు,మేజర్న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడుబూర్ గ్రామంలో మంగళవారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం జరిగింది ఈసమావేశానికి రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భాగంగా పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ భారత వ్యవసాయ చిరుధాన్యాల సంస్థ శాస్త్రవేత్త స్వర్ణ రోణంకి చిరుధాన్యాలు ముఖ్యంగా కొర్రలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు విలువ ఆధారిత ఉత్పత్తి గురించి అమెతెలిపారు. అలాగే కర్నూల్ ఏరువాక కేంద్రం కోఆర్డి నేటర్ డా. పి. సుజాతమ్మ ప్రత్తి, వేరు శనగ, మిరప, ఉల్లి మరియు జొన్న సాగులో పాటిం చవలసిన యాజమాన్య పద్ధతులు ఆ పంటల సస్యరక్షణ గురించి తెలిపారు. అధేవిధంగా డాక్టర్. శ్రీచందన మాట్లాడుతూ కేవీకే బనవాసి రైతులకు అందించే సేవలు గురించి రైతుల కు వివరించారు. కేవీకేలో రైతులకు అధిక దిగుబడి ఇచ్చే కంది తోపాటు కొర్ర విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. భార్గవి భూసార పరీక్షకు మట్టి ఎలా సేకరించాలి అనే విషయం రైతులకుతెలియ చేశారు, రామాంజనేయులు ఆత్మ సర్వీసెస్ గురించి వివరించారు, విచ్ఏ డిపార్ట్మెంట్ స్కీమ్స్ గురించి తెలిపారు రైతులకు,కంది, శనగ, ప్రత్తి సాయిల్శాంపిల్ కలెక్షన్ లిటరేచర్స్ ఇవ్వడం జరిగింది. వ్యవసాయ శాఖా సిబంది గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయండి

**బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టేబాధ్యత ప్రతి ఒక్కరిది అని, అలాగే బాలికల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంగన్వాడి కార్యకర్తలు పెద్దక్క, మమతఅన్నారు. పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో కిషోరి వికాసం వేసవి సెలవుల లోకార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్లిదండ్రులు,కిశోర బాలికలతో సమావేశం ఏర్పాటు చేసి బాల్య వివాహాలు జరగడం వలన వచ్చే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ఒకవేళ బాల్య వివాహం జరిపిస్తే 2006 బాల్య వివాహ నిషేధ చట్టం కింద పడే శిక్షలు జరిమానాల గురించి అవగాహనకల్పించడం జరిగినది. తల్లిదండ్రులతో మా పిల్లలకి బాల్య వివాహం చేయమని ప్రతిజ్ఞ చేపించిఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంటే మహిళా పోలీస్ కి తెలియజేస్తామని వారితో చెప్పించారు. అలాగే విద్య యొక్క ప్రాముఖ్యత, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, బాలల హక్కుల రక్షణ మరియు పోక్సో చట్టం, మంచి స్పర్శ ..చేడు స్పర్శ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ శకుంతల, ఎంఎల్ హెచ్ఎ మహాలక్ష్మి, ఆశ వర్కర్స్ చంద్రమణి, జయమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంగన్వాడి కార్యకర్తలు

## హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రతి వాహన దారుడు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ నిరంజన్కుమార్రెడ్డి వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవాడీ గ్రామంలో ప్రదాన రహదారి గుండా వెళ్లే పలు వాహ నాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహన దారులను ఉద్దేశించి మాట్లా డుతూ ప్రతి వాహన దారుడు తప్పకుండా హెల్మెట్ తో పాటు లైసెన్సు కల్గి ఉండాలని. వాహనలో డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించి వాహనాలు నడిపితే అటువంటి వారియొక్క బండ్లను సీజ్ చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

# జడ్పి పరిధిలో 9మంది ఉద్యోగుల బదిలీ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్న్యూస్ :** కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం పరిధిలోని వివిధ కార్యాలయాల నందు పనిచేస్తున్న 9మంది ఉద్యోగులకు మంగళవారం బదిలీ ఉత్తర్వులు జడ్పి సిఈఓ నాసరరెడ్డి అందచేశారు. ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు మరియు ఐదేళ్లు పూర్తి కాకున్నను బదిలీ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఈ నెల 1న జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎర్రబోతుల పాపిరెడ్డి ఆద్వర్యంలో సంబంధిత ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి 64మందిని బదిలీ చేశామన్నారు. తదుపరి బదిలీలు చేపట్టుటకు ప్రభుత్వం ఈ నెల 9వరకు పొడిగించడంతో అధ్యక్షులు బదిలీలు చేపడుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 9మందికి బదిలీ ఉత్తర్వులు అందచేసినట్లు తెలిపారు.

# పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో బుధవారం జరుగబోయే ఏరువాక పౌర్ణమి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని యస్ఐ హనుంతరెడ్డి తెలిపారు. మంగళవారం చింతకుంట, పల్లెపాడు, దొడ్డిబెళగల్ గ్రామాల్లో ఎరువాకపౌర్ణమి పండుగపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రతి సంవత్సరం ఏరువాకపౌర్ణమి పండుగను జరుపుకోవడం జరుగుతుందని ఈ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఘర్షణలకు, గొడవలకు పాల్పడితే ఎలాంటివారినైనా సహించేది లేదన్నారు. అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. కావున ప్రతి ఒక్కరు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, నజీర్, శ్రీనివాసులు, కానిస్టేబుళ్ళు శ్రీనివాసులు, మునిస్వామి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# వైభవంగా శ్రీశైల గిరి ప్రదక్షిణ



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గంగాసదనం మీదుగా బయలువీరభద్రస్వామి ఆలయం వద్దకు చేరుకోని బయలు వీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయరహదారిపైకి చేరుకుంటుంది.అక్కడి నుండి సారంగధర మఠం మీదుగాసాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని,రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది.రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది.శ్రీశైల క్షేత్రములోని ప్రాచీనమఠాలను,ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది.గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

# ప్రజల మద్దతే లక్ష్యంగా విధులు నిర్వహించాలి : ఎస్పీ

**– పారదర్శకంగా బదిలీలు**



సిబ్బంది బదిలీలు నిర్వహిస్తున్న ఎస్పీ అధిరాజ్ సింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** క్రమ శిక్షణ ఎంతో ముఖ్యమని, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా అన్నారు.జిల్లా వ్యాప్తంగా పారదర్శకంగా బదిలీల ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ముగ్గురు ఏఎస్‌ఐలు, 7 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 91 మంది కానిస్టేబుళ్ళను బదిలీ చేసినట్లు ఎస్పీ అన్నారు. ఐదేళ్ళు పూర్తి చేసుకున్న సిబ్బందికి బదిలీలు చేశామని అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో బదిలీ ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖాళీలను చూపించి అందుకు అనుగుణంగా కోరుకున్న స్థానాలకు బదిలీలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. భార్య, భర్తలు, అనారోగ్యంతో ఉన్న పోలీస్ సిబ్బందికి మినహాయింపు ఇచ్చి వారు కోరుకున్న చోటికి బదిలీలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు, డీపీవో సూపరిండెంటెండ్ ఖాదర్, స్పెషల్ బ్రాంచ్ సీఐలు మోహన్‌రెడ్డి, సూర్యమౌళి, డీపీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుగంగలో అక్రమ బదిలీలు

**– కార్యాలయం ఎదుట ఎన్‌జీవోస్ అసోసియేషన్ ధర్నా**



కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న ఎన్‌జీవోస్ అసోసియేషన్ నాయకులు

నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా కేంద్రంలోని తెలుగుగంగ కార్యాలయంలో అక్రమ బదిలీలు చోటు చేసుకున్నాయి. అసోసియేషన్‌లో ఆఫీసు బేరర్‌గా ఉన్న ఒక ఉద్యోగిని నంద్యాల హెడ్ క్వార్టర్స్‌ని కాదని వెలుగోడు డివిజన్‌కు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ నంద్యాల ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. కార్యనిర్వాహక అధికారి ఈ మధ్యనే విధుల్లో చేరడంతో ప్రస్తుతం కార్యాలయంలో ఎన్‌టీపీఏగా పని చేస్తున్న నరసింహారెడ్డి అక్రమ బదిలీలకు తెరలేపారని ఆరోపిస్తూ నిరసనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీ ఎన్‌జీవోస్ అసోసియేషన్ ఆఫీసు బేరర్‌గా ఉన్న రమేష్‌బాబు అసోసియేషన్ పరిధిలోని గాజులపల్లె ఉప కార్యాలయానికి బదిలీ ఆప్షన్ ఇచ్చారు. ఇందుకు కలెక్టర్ ఉత్తర్వులు కూడా ఉన్నాయి. తెలుగుగంగ ఎస్ఈ రమేష్‌బాబును వెలుగోడు డివిజన్‌కు బదిలీ చేశారు. నంద్యాల హెడ్ క్వార్టర్‌లోని ఏదైనా కార్యాలయానికి బదిలీ చేయాల్సి ఉండగా వెలుగోడు డివిజన్‌కు బదిలీ చేశారు. అలాగే గాజులపల్లె సబ్ డివిజన్ నంబర్ -3లో పని చేస్తున్న వికలాంగుడు సీనియర్ అసిస్టెంట్ కేశాలు బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అలాగే సీనియర్ అసిస్టెంట్ వికలాండుగు శ్రీకాంత్ ఆళ్ళగడ్డ నుంచి నంద్యాలకు బదిలీ దరఖాస్తు పెట్టుకున్నాడు. వీరి





తెలుగుగంగ ఎస్ఈ కార్యాలయం

విషయంలో మానవత్వం మరచిన ఉన్నతాధికారులు బదిలీ దరఖాస్తును పరిగణలోకి తీసుకోలేదు. ఎస్ఈని ఎన్‌టీపీఏ తప్పుదారి పట్టించి అక్రమ బదిలీలు చేపట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ బదిలీలను రద్దు చేయాలని అసోసియేషన్ నంద్యాల అధ్యక్షుడు మణిశేఖర్‌రెడ్డి, కార్యదర్శి హుసేన్‌రెడ్డి, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో నర్సారెడ్డి, విజయ్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలి





నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** జగన్ మీడియా మహిళలను కించపరిచే విధంగా అనుచిత వాఖ్యలు చేసిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణరాజులు రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని తెలుగు మహిళలు, మహిళ సంఘాలు, మహిళలు డిమాండ్ చేశారు. మంగళవారం జగన్ మీడియాలో మహిళలను కించపరిచేవిధంగా మాట్లాడిన దాన్ని ఖండిస్తు మహిళ సంఘాలు, మహిళలు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ నాయకురాళ్లు మాట్లాడుతూ కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాసులు వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్టు మీడియాను మూసి వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర మహిళల కోపాగ్నికి ఆహుతి కాకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, మహిళ సంఘాల నాయకురాళ్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** జాతీయ రహదారి 544డి అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రహదారులు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారులు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

**కైప గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి బి.సి**

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గం కైప గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మంగళవారంనాడు పర్యవేక్షించారు. రోడ్ల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని



కైప గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

అధికారులకు సూచించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా పనులను చేయాలన్నారు.

# ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న విద్యార్థినీని సన్మానించిన బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లె రవ్వలకొండ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజి విద్యార్థినీ గరుడ జమీమాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహించిన షైనింగ్ స్టార్ 2025 ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న విద్యార్థి జమిమాకు రాష్ట్ర మంత్రి వర్యులు బి.సి జనార్ధన్ రెడ్డి గారి సతీమణి బి.సి ఇందిరారెడ్డి సన్మానించి నగదు బహుమతిని అందించారు.



# సుంకుల పరమేశ్వరీకి ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే గిత్త, పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్రలు**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో వెలసిన శ్రీ సుంకులా పరమేశ్వరి దేవి 9వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు తాటిపాడు గ్రామానికి చేరుకొని సుంకుల పరమేశ్వరి దేవికి నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకుల పరమేశ్వరి దేవి కరుణ, కటాక్షంతో గ్రామ ప్రజలు, నియోజకవర్గ ప్రజలు, రైతులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందికోట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లక్ష్మినారాయణ, గ్రామ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి గిరిశ్వర్‌రెడ్డి, లక్ష్మన్న గౌడ్, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస గౌడ్, రవికాంత్, ప్రభాకర్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, భూషి గౌడ్, పాల్గొన్నారు.



సుంకుల పరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గిత్త, మాండ్రలు